మైసిగండి మైసమ్మ ఆలయ హుండీ లెక్కింపు

కడ్తాల్, జనవరి 22, ప్రభాతవార్త : మండల పరిధిలోని మైసిగండి మైసమ్మ దేవాలయంలో బుధవారం రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ టి.శేఖర్, ఆలయ ఫౌండర్ ట్రస్టు చైర్మన్ సిరోలి పంతునాయక్, ఈఓ స్నేహ లత ఆధ్వర్యంలో 76, రోజుల హుండీ లెక్కింపులో భాగం గా రూ. 15,04,074/ పదిహేను లక్షల నాలుగు వేల డెబ్బై నాలుగు రూపాయలు ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఆర్పీ భాస్కర్, వి.అరుణ్, ఆలయ ఉప అర్చకులు మాదారం యాదగిరి, సిబ్బంది పి.కృష్ణ, బి.చంద్రయ్య, జి.రాములు, ఇ.శ్రీనివాస్, పత్య నాయక్, హర్షవర్ధన్, అన్నపూర్ణ సేవా ట్రస్టు, కెనరా బ్యాంక్ సిబ్బంది. పోలీసు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : అదనపు కలెక్టర్

శామీర్‌పేట, జనవరి22, ప్రభాతవార్తః అర్హులందరికి సంక్షేమ పథకాలను అందజేస్తామని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి తెలిపారు. బుదవారం మూడుచింతలపల్లి మండలం కొల్తూరు గ్రామసభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.గతం లో ధరఖాస్తు చేసుకోని వారు కంగారు పడవద్దని ఇప్పుడు కూడా ధరఖాస్తు చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అంతే కాకుండా గ్రామ,వార్డు సభలలో నోటీసు బోర్డులలో ఉంచిన జాబితాలను ఒకసారి చూసుకుని ఏవైనా అభ్యంతరాలు ఉంటే గ్రామస్తులు,గ్రామపెద్దలు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

బిఆర్ఎస్ నాయకులు చౌకబారు మాటలు మానుకోవాలి

-మాజీ ఎమ్మెల్యే ఆనంద్‌పై మండిపడ్డ కాంగ్రెస్ నాయకులు

వికారాబాద్ జనవరి 22, ప్రభాతవార్త: బీఆర్ఎస్ నాయకులు చౌకబారు మాటలు మానుకోవాలని, మాజీ ఎమ్మెల్యే ఆనంద్ వ్యక్తి విమర్శలు చేయడం సరికాదని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ముత్తహర్‌షరీఫ్, శ్రీనివాస్ ముదిరాజ్, రంగరాజ్, రెడ్యానాయక్, కౌన్సిలర్ మురళి ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆర్ద సుధాకర్ రెడ్డి పై బీఆర్ఎస్ నాయకులు వ్యక్తి దూషణలు చేయడం సరికాదన్నారు. చౌకబారు మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షునిగా గత 12 సంవత్సరాల నుంచి కొనసాగుతూ, కౌన్సిలర్‌గా సైతం పట్టణ ప్రజలకు, పార్టీకి ఎంతో సేవ చేశారని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ వికారాబాద్ అభివృద్ధికి చేసింది శూన్యం అని, అందుకే వారిని నియోజకవర్గ ప్రజలు గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించడంతో ఓటమి పాలయ్యారని గుర్తు చేశారు. ప్రజలు తిరస్కరించిన మాజీ ఎమ్మెల్యే ఆనంద్‌కు ఇంకా కనువిప్పు కలుగడం లేదని వారు ఉద్ఘాటించారు. గత ఐదు సంవత్సరాలుగా గుర్తుకురాని వికారాబాద్ ప్రాంత అభివృద్ధి ఇప్పుడు ఆనంద్‌కు గుర్తుకు రావడం హాస్యాస్పదమన్నారు. ఫోటోలు దిగడానికి మాత్రమే పనికొచ్చే ఆనంద్, శాసనసభ్యుడిగా పనికిరారని ప్రజలు నిర్ణయించి తిరస్కరించారని అన్నారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హయంలో వికారాబాద్ ప్రాంతం ఊహించని రీతిలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా ఏర్పాటు విషయంలో గడ్డం ప్రసాద్ కుమార్, సుధాకర్ రెడ్డి చూపిన చొరవ మరవలేనిదని, కాంగ్రెస్ ఉద్యమాల ఫలితం నేటి మన వికారాబాద్ జిల్లా అని ఉద్ఘాటించారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఒక్క రేషన్ కార్డు సైతం ఇవ్వలేరని, డబుల్ బెడ్‌రూం ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేశారని విమర్శించారు. వికారాబాద్‌లో ఎక్కడ డబుల్ బెడ్‌రూం లు కట్టారో మెతుకు ఆనంద్ వచ్చి చూపిస్తే వారికి అక్కడే సన్మానం చేస్తామని పేర్కొన్నారు. ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప మాజీ ఎమ్మెల్యే వికారాబాద్ చేసిందేమి లేదని విమర్శించారు. నాయకులు వేణుగోపాల్ రెడ్డి, అసిఫ్, రహీం, యాదగిరి, జంగయ్య, శ్రీకాంత్, బందయ్య, రాజుగౌడ్, రహీం, ప్రవీణ్, రాములు, భూషణ్, నరేందర్ పాల్గొన్నారు.

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు

యాచారం ఉన్నత పాఠశాలలో ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

యాచారం జనవరి 23 ప్రభాతవార్త

జాతీయ రహదారి భద్రతా మహోత్సవాలు పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే ట్రాఫిక్ రూల్స్ పై సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మధు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యాచారం జడ్పీహెచ్ఎస్ నుండి 350 మంది విద్యార్థుల చే సాగర్ రహదారిపై పై అవగాహన కల్పిస్తుంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన పొందడం అందరి కి అవసరం అన్నారు. ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన పొందడం వలన ప్రమాదాల బారి నుండి నివారించవచ్చు అన్నారు. వాహనదారులందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి క్రమశిక్షణతో నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల నరసింహ, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మల్లేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం టాస్క్‌ఫోర్సు దాడులు

జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి

టాస్క్‌ఫోర్సు అధికారులు సీజ్ చేసిన వాహనాలు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 22, ప్రభాతవార్త: అక్రమ రవాణా పై జిల్లాలో నిరంతరంగా పోలీస్ టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు కొనసాగుతాయని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి తెలిపారు. జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు జిల్లాలోని యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలో దాడులు చేసి 4 ఇసుక ట్రాక్టర్‌లు, ఒక కలప ట్రాక్టర్‌ను పట్టుకొని సిజ్ చేయడం జరిగిందని ఎస్పీ తెలపారు. యాలాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాస్నం గ్రామ శివార్లలో అనుమతి లేకుండా కలప రవాణా చేస్తున్నా ట్రాక్టర్‌ని, విశ్వనాధ్‌పూర్ గ్రామ శివారులో నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నా 4 ఇసుక ట్రాక్టర్ లను టాస్క్ ఫోర్స్ బృందం పట్టుకుని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. సంబంధిత వ్యక్తులపై ఆయా పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరిగిన, అక్రమ రవాణాలు జరిగిన వెంటనే టాస్క్ ఫోర్స్ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు.

కొర్రెముల ఏకశిలా నగర్ వద్ద పోలీస్ పికెట్

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 22, ప్రభాత వార్త: పోచారం మున్సిపల్ పరిధిలోని కొర్రెముల ఏకశిలానగర్‌లో పోలీసులు పికెటింగ్ ఏర్పాటు చేశారు. ఏకశిలానగర్ వెంచర్ వద్ద మంగళవారం జరిగిన సంఘటనతో పోచారం ఐటీ కారిడార్ పోలీసులు బుధవారం పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. బీజేపీ స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ పర్యటన సందర్భంగా జరిగిన దాడిలో ఇద్దరు వ్యక్తులకు గాయాలు అయి ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. ఇరు వర్గాల మధ్యన జరిగిన ఘర్షణ సందర్భంగా ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా పోలీస్ పికేటింగ్ ఏర్పాటు చేసినట్లు సీఐ రాజు వర్మ తెలిపారు.

మౌలిక సదుపాయాల ఏర్పాటుకు చర్యలు

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

బిసీ బాలుర వసతి గృహంలో టాయిలెట్స్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

దౌల్తాబాద్, జనవరి 22, ప్రభాతవార్త: గురుకులాల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. బుధవారంరోజు దౌల్తాబాద్ మండలంలో కెజిబివి బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా గురుకుల పాఠశాల పరిసరాలను,వంట గదులను,వంట సామాగ్రిని, బియ్యంను, డార్మెంటరీ రూమ్‌లను కలెక్టర్ పరిశీలించారు.ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు ఇచ్చే త్రాగునీటి నాణ్యతను ఎప్పటికప్పుడు హెచ్‌టుఎస్ టెస్ట్ వైల్ ద్వారా పరీక్షించి త్రాగు నీరును ఇవ్వాలని సూచించారు.పాఠశాలలో స్నానాల గదులను ఏర్పాటు చేయాలని,బెడ్స్,ల్యాబ్,వంట సామాగ్రి ఏర్పాటు చేయాలని విద్యార్థులు కలెక్టర్‌ను కోరగా,విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు అంచనా ప్రకారం ప్రణాళిక తయారు చేయాలని సంబంధిత అదికారులను ఆదేశించారు.మరమ్మత్తు పనులు చేయించేందుకు కావలసిన నిధులకోసం ప్రతిపాదనలు సమర్పిస్తే నిధులు మంజూరు చేస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ సంధర్భంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి సహాపంక్తి భోజనం చేశారు.అనంతరం తిమ్మాయిపల్లి గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణాపనులను పరిశీలించారు.అంగన్వాడీ కేంద్రానికి ఉపయోగపడే విధంగా నిర్మాణ పనులు జరగాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.అంగన్వాడీ విద్యార్థులతో మాట్లాడి వారికి నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం దౌల్తాబాద్ మండలంలో కొత్తగా నిర్మించిన గ్రాంథాలయ బిల్డింగ్‌ను పరిశీలించి మిగిలిపోయిన పనులను వేగవంతంగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం దౌల్తాబాద్ బిసి బాలుర వసతి గృహాన్ని పరిశీలించి విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కొడంగల్ నియోజకవర్గ కడ స్పెషల్ ఆఫిసర్ వెంకట్‌రెడ్డి,తహసీల్దార్ గాయత్రి, ఎస్ఐ రవిగౌడ్,ఇంచార్జి ప్రిన్సిపల్ బసమ్మ,ఏంపీడీఓ శ్రీనివాస్, సుదర్శన్,విద్యార్థులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేదార్‌నాథ్ ఆలయ నిర్మాణానికి భూమి పూజ

మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట గ్రామంలో దక్షిణేశ్వర్ కేదార్‌నాథ్ ఆలయ నిర్మాణ భూమి పూజ నిర్వహిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

మేడ్చల్, జనవరి 22, ప్రభాతవార్త ః మేడ్చల్ మండలంలో నిర్మిస్తున్న కేదార్‌నాథ్ ఆలయాలనికి తన పూర్తి మద్దతు ఉంటుందని, ఆలయ నిర్మాణానికి అడ్డంకులు లేకుండా చూస్తానని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట గ్రామ శివారులో దేవ్ భూమి ఉత్తరాఖండ్ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో చేపట్టనున్న శ్రీ దక్షిణేశ్వర్ కేదార్‌నాథ్ మందిర నిర్మాణానికి బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ ఈటల రాజేందర్ విచ్చేసి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో గొప్పవని, వాటిని ప్రధానమంత్రి నరేంద్రమోడి కాపాడుతూ ప్రపంచానికి చాటిచెప్పారని అన్నారు. ప్రధానమంత్రి హయంలో దేశం యొక్క జౌన్నత్యం ప్రపంచానికి తెలిసిందని అన్నారు. తెలంగాణ గడ్డ దేవాలయాలకు నిలయమని, హైదరాబాద్ అందరిని హక్కున చేర్చుకునే అడ్డ అని అన్నారు. ఆలయ నిర్మాణాలు జరుగడం శుభసూచికమని, ఈ ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా సంస్థాన్ సభ్యులు ఎంపీని ఘనంగా సన్మానించారు. కాగా చార్‌దామ్‌లోని కేదార్‌నాథ్ ఆలయ నమూనాలో నిర్మించరాదని ఆ ఆలయ నిర్వహకులు నోటీసులు పంపగా తాము నిర్మించే ఆలయం నమూనా కేదార్‌నాథ్ ఆలయానికి పొంతన లేకుండా నిర్మిస్తున్నామని ఇక్కడి ఆలయ నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు, ఆయా పార్టీల నాయకులు నందారెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్, బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ మోహన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జగన్‌గౌడ్, మేడ్చల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు శైలజా హరినాథ్, మున్సిపల్ కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్, సేవా సంస్థాన్ అధ్యక్షుడు జైపాల్ నయాల్, నభ్యులు యోగేష్, సుబాష్. మనోజ్ కమల్ పంథ్, ఆరోహి, దీప్తి, మహేశ్వరీ, రాజేందర్ రావత్, స్వామి కమలేష్, నాయకులు రామకృష్ణుడు, కుమార్ యాదవ్, పుష్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా అధికారులు సమిష్టిగా పనిచేయాలి

జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జనవరి 22 ప్రభాతవార్త : ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హత ఉన్నవారందరికి అందేలా అధికారులు అందరూ సమిష్టిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి. బుధవారంం రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో 8వ వార్డులో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభలో జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ నెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు నాలుగు రోజులు ప్రజాపాలన గ్రామ, వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ఎంపిక చేసేందుకు అధికారులు ఫీల్డ్ వేరిఫికేషన్ చేయడం జరిగిందని, ఆ వేరిఫికేషన్ జాబితాను గ్రామ, వార్డు సభలో సభ్యులకు వినిపించి అనర్హులు, అర్హత ఉండి జాబితాలో లేని వారి గురించి సభలలో ఏర్పాటు చేసిన కౌంటర్లో దరఖాస్తులను స్వీకరించి మళ్లీ ఫీల్డ్ వేరిఫికేషన్ చేసి తుది జాబితాను రూపొందించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములను గుర్తించి రైతుభరోసా అందించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే కొత్త రేషన్ కార్డుల జారీకి కార్డులలో మార్పులు చేర్పుల కోసం ప్రజాపాలన కార్యక్రమం, సోషియా ఎకనమిక్ సర్వే ద్వారా సేకరించిన డాటా ఆధారంగా దరఖాస్తు చేసుకున్న వారి జాబితా సిద్ధం చేయడం జరిగిందని ఆ జాబితాలో అభ్యంతరాలు, అర్హత ఉండి జాబితాలో పేర్ల లేని వారు సభలలో ఏర్పాటు చేసిన కౌంటర్‌లో దరఖాస్తు చేసుకోవాలని గ్రామ, వార్డు సభల సమావేశానికి రాని వారు మండల కేంద్రాల్లో, మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇల్లు లేని వారిలో సొంత ఇంటి జాగా ఉండి కొంతమంది సొంత ఇంటి జాగా లేని వారు, నివాసానికి యోగ్యం కానీ ఇండ్లలో ఉంటున్న వారు చేసుకున్న దరఖాస్తుల ఆధారంగా ఫీల్డ్ వేరిఫికేషన్ చేసి లిస్టు తయారు చేయడం జరిగిందని ఆ లిస్టులో పేరు లేని వారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. ఈ వార్డు సభలో కందుకూర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, మహేశ్వరం తహసీల్దార్ సైదులు, తుక్కుగూడ మున్సిపల్ చైర్ పర్సన్ హేమలత రాజు, వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల ఎంపిక నిరంతర ప్రక్రియ

ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, మండలి విప్ మహేందర్‌రెడ్డి

ప్రజా పాలన సభలో మాట్లాడుతున్న మండలి విప్ మహేందర్‌రెడ్డి పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 22, ప్రభాతవార్త: సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అని, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, మండలి విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామంలో ప్రజాపాలనలో భాగంగా మండలి విఫ్ మహేందర్ రెడ్డి, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలతో కలిసి గ్రామ సభలో పాల్గొని, పథకాల గురించి వారు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వండి, తనను గెలిపించండి అని ఎలక్షన్ ప్రచారంలో అడిగామని, మాపై నమ్మకంతో మీరు మాకు అవకాశం ఇచ్చారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మొత్తం అధికార యంత్రాంగం మీ ఇంటి ముందుకు వచ్చి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలను నిరంతరం అమలు చేస్తామని, దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి రైతుకి 22 వేల కోట్ల రూపాయలతో రైతు రుణమాఫీ చేశామని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ కడుతూ, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి రైతుకి రుణమాఫీ చేయిస్తామని, ఇంకా ఎవరికైనా కాకపోతే చేయించే బాధ్యత తాము తీసుకుంటామని అన్నారు. గతంలో సంక్షేమ పథకాల కోసం ప్రజలు జిరాక్స్ పేపర్లు పట్టుకొని కార్యాలయాల చూట్టూ తిరిగేవారని, ఇప్పుడు మన ప్రజా ప్రభుత్వంలో అలా కాదని, ప్రజలకు కష్టాలు తీరుతున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత పారదర్శకంగా సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు అందిస్తామని తెలిపారు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26న మరో 4 పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష నాయకులు చెప్పే మాటలు నమ్మవద్దని, ప్రతిపక్ష నేత కేసీఆర్ కు కూడా రైతు భరోసా అందిస్తామని అన్నారు. భూమి లేని నిరుపేదలకు కూడా సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వడమనేది దేశంలోనే చారిత్రాత్మకమైన నిర్ణయమని పేర్కొన్నారు. అర్హులైన వారి పేర్లు లిస్ట్ లో లేకుంటే మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, మార్కెట్ చైర్మన్ బాల్‌రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ రవిగౌడ్, నాయకులు రాజ్‌కుమార్, పాండు తదితరులు పాల్గొన్నారు.

మద్గుల్‌చిట్టంపల్లి వార్డు సభలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు

జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

వికారాబాద్ జనవరి 22, ప్రభాతవార్త: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పతకాలు అంద జేయడమే ప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం వికారాబాద్ మున్సిపల్ పరిదిలోని 8వ వార్డు మద్గుల్ చిట్టెంపల్లిలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన వార్డు సభలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే రైతు భరోసా, ఇందరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాలకు అర్హుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న వార్డు సభలలో చదివి వినిపించిన జాబితాలో మీ పేర్లు లేకుంటే మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వార్డ్ సభలో ప్రదర్శనలో ఉంచిన జాబితాలో పేర్లులను ఒకసారి చూసుకొని, ఏవైన అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికే కాకుండా, ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు సైతం ఇప్పుడు నిర్వహిస్తున్న వార్డు సభలలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని కలెక్టరు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేసారు. మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల రమేష్ మాట్లాడుతూ, 6 గ్యారంటీలలో భాగంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు పథకాలు అందుతాయని అన్నారు. జాబితాలో పేర్లు లేనివారు నిరాశ పడకుండా దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఈ వార్డు సభలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, కౌన్సిలర్‌లు సుధాకర్‌రెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల పహారాలో గ్రామసభలు

వెంకటాపూర్ గ్రామసభలో ఇండ్లు రాలేదని అధికారులతో గొడవకు పడిన వారిని సముదాయిస్తున్న పోచారం ఐటీ కారిడార్ పోలీసులు

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 22, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన గ్రామ సభలు పోలీస్ పహారాలో గట్టి బందోబస్తు మధ్యన జరుగుతున్నాయి. ప్రజాపాలన గ్రామసభకు విచ్చేసిన జనాలకు అధికారులు సరియైన సమాధానం చెప్పలేక ముఖం చాటేస్తుండటంతో కొన్ని చోట్ల పోలీసులే జనాలకు నచ్చజెప్పుతున్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్‌లో బుధవారం ప్రజాపాలన గ్రామసభ ఎంపీడీవో గీతారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాలుగు పథకాలు ఇందిరమ్మ రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాల లబ్దిదారులకు ఎంపిక కాబడిన పేర్లు అధికారులు వెల్లడిస్తున్నారు. దీంతో తాము దరఖాస్తు చేసిన తమకు ఇండ్లు రాలేదని, రేషన్ కార్డులు రాలేదని ప్రధానంగా గ్రామసభలకు విచ్చేస్తున్న మహిళలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు చెప్పుతున్నా ఇంకెన్నిసార్లు దరఖాస్తులు చేసుకోవాలని అధికారులను నిలదీస్తున్నారు. దీంతో అధికారులు జనాలకు జవాబు చెప్పలేకదీగాలు పడుతున్నారు. గ్రామాల్లో స్థానిక నాయకుల పదవీకాలం అయిపోవడంతో పథకాలు ప్రజలకు అందకపోవడానికి అధికారులదే బాధ్యత అంటూ అధికారులపైకి నెట్టుతున్నారు. కొన్ని చోట్ల గొడవలు జరుగుతుండటంతో పోలీసులు కల్పించుకుని సర్దిజెపుతున్నారు. వెంకటాపూర్ గ్రామంలో మహిళలు అధికారులపై విరుచుకుపడ్డారు. ప్రధానంగా గ్రామ బిల్ కలెక్టర్ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఎన్నిసార్లు దరఖాస్తులు ఇచ్చిన ప్రయోజన లేదని మహిళలు వాపోతున్నారు. గొడవ తీవ్రమవుతుండగా పోలీసులు కల్పించుకుని బాధితులకు కౌన్సిలింగ్ ఇచ్చి సర్దిచెబుతున్నారు. ప్రజల నుండి అందుతున్న దరఖాస్తులు పెద్ద ఎత్తున రావడంతో లబ్దిదారుల ఎంపిక అధికారులకు తీవ్ర తలనొప్పిగా మారుతోంది. పోలీసుల బందోబస్తులేకపోతే గ్రామసభలు జరిగే పరిస్థితి గ్రామాల్లో కనిపించడం లేదని అధికారులే వాపోతున్నారు. వెంకటాపూర్ గ్రామ సభలో పాల్గొన్న వారిలో ఎంపీడీవో గీతారెడ్డి, ఎంపీవో రవికుమార్, మాజీ ఎంపీటీసీ రామరావు, మాజీ సర్పంచ్ దేశం బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో మరమ్మత్తు పనులు వేగవంతం చేయాలి : కలెక్టర్ ప్రతీక్ జైన్

ప్రజలు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలి

–దౌల్తాబాద్ ఎస్సై రవిగౌడ్

దౌల్తాబాద్ జనవరి 22, ప్రభాతవార్త:

ప్రజలు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని దౌల్తాబాద్ ఎస్సై రవిగౌడ్ అన్నారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి ఆదేశాలమేరకు దౌల్తాబాద్ మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో 33వ రోడ్డుభద్రత వారోత్సవాలను నిర్వహించడం జరిగిందన్నారు. ట్రాఫిక్ నియామాలైన ట్రిపుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్, మైనర్ డ్రైవింగ్, విత్తౌట్ హెల్మెట్ లాంటివి చేస్తే కఠినంగా చట్టపరంగా మోటార్‌వెహికిల్ చట్టంకింద జరిమానాలు విధించి వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. మద్యంత్రాగి డ్రైవింగ్‌చేస్తే అట్టి వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, ప్రజలు అందరు ట్రాఫిక్ నియమాలను పాటించి పోలీసులకు సహకరిస్తూ వారి కుటుంబాలకు ఇంటి పెద్దదిక్కులు కోల్పోకుండా చూసుకోవాలని ఎస్సై తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై అఖిల్, హెడ్ కానిస్టేబుల్ దేవదాస్,కానిస్టేబుల్ శివ,శ్రీశైలం,హోమ్‌గార్డ్ పండారి తదితరులు పాల్గొన్నారు.

ఆనాడు బ్రతిమిలాడితే బస్సు ఎక్కలేదు
నేడు బస్సుకోసం పల్లెలు, పట్టణాలు కదులుతున్నాయి

–షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, జనవరి 22, ప్రభాతవార్త:

తెలంగాణరాష్ట్రం ఏర్పడ్డాక గతపదేళ్లు ఆర్టీసీప్రగతి విధ్వంసం జరిగిందని, ఆర్టీసీ ఆర్థికప్రగతి అడుగంటిపోయిందని జనాలను బ్రతిమిలాడితే కూడా ఆర్టీసీబస్సు ఎక్కేపరిస్థితి అప్పట్లోలేదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కారులో నేడు పల్లెలు,పట్టణాలు ఆర్టీసీబస్సు ఎక్కడానికి కదులుతున్నాయని, ఆర్టీసీకి పునర్జీవం పోసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం షాద్‌నగర్ ఆర్టీసీ డిపోలో డిపోమేనేజర్ ఉష ఆధ్వర్యంలో మేకగూడ, హైదరాబాద్, నారాయణపేటతో పాటు పలు ప్రాంతాలకు అదనంగా బస్సు సర్వీసులను ఎమ్మెల్యే శంకర్ ప్రారంభించారు. ఈసందర్భంగా మేకగూడ గ్రామస్థులు సుక్యా నాయక్, నందిగామ మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, తదితరుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంకర్, డిపోమేనేజర్ ఉషను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే ప్రసంగించారు. గతపదేళ్లు ఆర్టీసీ అభివృద్ధిని విధ్వంసం చేశారని గత పాలకులపై మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కారు మహిళలకు ఉచితబస్సు ప్రయాణసౌకర్యాన్ని కల్పించి మళ్లీ ఆర్టీసీకి కొత్తకళను తీసుకువచ్చారని తెలిపారు. ఒకప్పుడు ఆర్టీసీబస్సు ఎక్కాలని సిబ్బంది బ్రతిమిలాడితే కూడా ప్రజలు ఎక్కేవారు కాదని, ఇప్పుడు ప్రభుత్వ నిర్ణయంతో పల్లెలు, పట్టణాలనుండి ప్రజలు ఆర్టీసీబస్సులను ఆశ్రయిస్తున్నారని, ఇది ఎంతో శుభపరిణామమని అన్నారు. ఉచితబస్సు ప్రయాణానికి ప్రభుత్వమే నిధులు భరించి వారి అభివృద్ధికి పాటుపడుతున్నామని గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నో గ్రామాలకు బస్సులను నిలిపివేశారని, ఇతర డిపోల బస్సులు మనప్రాంతానికి వచ్చేవి కావని, ఇప్పుడు అన్ని సమస్యలు ప్రాథమికంగా తీర్చామని, మంత్రి పొన్నం ప్రభాకర్, తదితర అధికారులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

మహబూబ్‌నగర్ వద్దు.. రంగారెడ్డి ముద్దు..

జిల్లా పునర్విభజన తర్వాత షాద్‌నగర్ బస్‌డిపో ఇంకా పాలమూరు జిల్లా ఆర్టీసీ రీజియన్‌లోనే కొనసాగుతుందని, ఇప్పుడు రంగారెడ్డి జిల్లాలో ఉంటే తమకు పరిపాలన సౌలభ్యం కలుగుతుందని ఆర్టీసీ కార్మికులు నరసింహ్మ, అర్జున్ తదితరులు ఎమ్మెల్యే శంకర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఈ సభలో దీనికి సంబంధించిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. పరిపాలన సౌలభ్యాన్ని పెంచే విధంగా తమ డిపోను రంగారెడ్డి జిల్లాకు మార్చాలని కోరారు. దీనిపై స్పందించి ఎమ్మెల్యే ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజమైన పరిపాలన సౌలభ్యం కల్పించేందుకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. డిపో అభివృద్ధికి ఇప్పటికే మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో 20బస్సులను తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. ఫిబ్రవరి తర్వాత మరికొన్ని బస్సులు నూతన సిబ్బంది కూడా అదనంగా వస్తారని ఎమ్మెల్యే సూచనప్రాయంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విష్వం, నాయకులు చెన్నయ్య, బాల్‌రాజ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, జంగ నరసింహ్మ, అగ్గనూరు బస్వం, రఘు నాయక్, మాజీ ఎంపీటీసీ భార్గవకుమార్ రెడ్డి, మైనార్టీ నేతలు జమ్మద్‌ఖాన్, వీర్లపల్లి మహబూబ్, ముబారక్ ఖాన్, సయ్యద్ ఖదీర్, అన్వర్, శ్రీను నాయక్, ఆశన్నగౌడ్, లింగారెడ్డిగూడెం అశోక్, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాం
ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకట్ రాంరెడ్డి

షాద్‌నగర్, జనవరి 22, ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం షాద్‌నగర్ డివిజన్ కమిటీ సమావేశంసంఘం అధ్యక్షుడు పంది వెంకట్‌రాంరెడ్డి అధ్యక్షతన షాద్‌నగర్ బైపాస్ యమ్మి హోటల్‌లో నిర్వహించారు.

ఈసమావేశంలో రాబోవు రోజుల్లో ఉద్యమకారుల సంక్షేమంకోసం నిరంతరం పనిచేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినహామీని సాధించే విధంగా కృషిచేయాలని తీర్మానించారు. అదేవిధంగా మండల కమిటీలను ఈనెలాఖరు వరకు పూర్తి చేయాలని, ముందుగా జనవరి 26న ఫరూఖ్‌నగర్ మండల కమిటీ, షాద్‌నగర్ పట్టణ కమిటీల ఎన్నిక, జనవరి 27న కొందుర్గు, జిల్లేడ్–చౌదరిగూడ మండలాల కమిటీలను ఎన్నుకోవాలని నిర్ణయించారు. షాద్‌నగర్ డివిజన్ కమిటీ ఎన్నిక తర్వాత కేశంపేట మండల కమిటీని ఎన్నుకోవడం జరిగిందని, మధ్యలో కొంత ఆలస్యం జరిగిందని, త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే పనిలో ఉన్నారని అన్నారు. కావున నిజమైన ఉద్యమకారులను గుర్తించి వారి వివరాలను డివిజన్ కమిటీకి తెలియజేయాలని, అందుకోసం మండల కమిటీలు, పట్టణ కమిటీలను ఎన్నుకుంటున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం డివిజన్ గౌరవ అధ్యక్షుడు పినపాక ప్రభాకర్, సలహాదారులు నక్కల వెంకటేష్ గౌడ్, కో కన్వీనర్లు జాంగారు నరసింహ్మ, మహ్మద్ సిరాజుద్దిన్, ఉపాధ్యక్షులు ఆర్ల యాదయ్య, జాంగారి రవి, సిద్ధల శ్రీనాథ్, కోఆర్డినేటర్ మామిడిపల్లి శరత్ తదితరులు పాల్గొన్నారు.

వేద పాఠశాల విద్యార్థులకు అన్నదానం

షాద్‌నగర్, జనవరి 22, ప్రభాతవార్త:

షాద్‌నగర్ మాజీ ఉపసర్పంచ్, పారిశ్రామిక సంఘం మాజీ అధ్యక్షుడు, కురువ సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు కీర్తిశేషులు గడ్డం లింగయ్య 6వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారులు గడ్డం శ్రీనివాస్ (క్యూసెట్ శ్రీను), గడ్డం వెంకటేష్‌లు కిషన్ శ్రీసద్గురు పంచాచార్య వీరశైవ ఆగమ పాఠశాలలో వేదవిద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సంగయ్య ఆధ్వర్యంలో శివాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో గడ్డం లింగయ్య కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

బొంరాస్‌పేట్, జనవరి22, ప్రభాతవార్తః

బొంరాస్‌పేట్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను కేంద్ర ఆరోగ్యం కుటుంబ సంక్షేమశాఖ సీనియర్ ప్రాంతీయ సంచాలకురాలు డాక్టర్ అనురాధ పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేరోగులకు వైద్యులు మెరుగైనవైద్యంను అందించాలని అన్నారు. ఆరోగ్యకేంద్రంలో ఉన్న వివిధవిభాగాలను పరిశీలించి సిబ్బందితో సమావేశం అయ్యారు. వైద్య ఆరోగ్యశాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలపై ఆమె సిబ్బందితో మాట్లాడిన అనంతరం సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ప్రతిరోజు వస్తున్న ఓపి ఎంతమంది ఆరోగ్యకేంద్రంకు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఇన్‌పేషంట్లు ఎందుకులేరని డాక్టర్ హేమంత్‌ను అడగడం జరిగింది. 24/7 పిఎచ్‌సి అయినందున ఇక్కడ రోగులకు వైద్యులకులోటు లేకుండా అదనంగా ఒక వైద్యుడిని నియమించాలని డిఎంఎచ్‌ఓను ఆమె ఆదేశించారు. ఆరోగ్య ఉపకేంద్రాల తనిఖీలకు వెళ్లినప్పుడు అక్కడ రోగులను పరీక్షించాలని వైద్యుడికి సూచించారు. ఎన్‌క్వాస్, కాయకల్పకు ఆసుపత్రి ఎంపిక కావడం జరిగిందని డిప్యూటీ డిఎంఎచ్‌ఓ రవీంద్రయాదవ్ తెలిపారు. డిఎంఎచ్‌ఓ వెంకటరమణ, డాక్టర్ అక్షయ్, సిఎచ్‌ఓ శివరాజ్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

బ్రాహ్మణ పరిషత్ పట్టణ అధ్యక్షుడిగా సుజీవన్ వావిలాల

షాద్‌నగర్, జనవరి 22, ప్రభాతవార్త:

షాద్‌నగర్ పట్టణానికిచెందిన సీనియర్ యువనాయకుడు సుజీవన్ వావిలాల బ్రాహ్మణ పరిషత్ షాద్‌నగర్ పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. బ్రాహ్మణపరిషత్ సంఘంలో కీలకనాయకుడిగా పరిగణిస్తున్న సుజీవన్ వావిలాల మంచి అనుభవంగల నాయకుడు. సమకాలీన సామాజిక రాజకీయాల్లో సుజీవన్‌ది అందెవేసిన చేయి. రాజకీయ పలుకుబడి కలిగిన సుజీవన్ బ్రాహ్మణసంఘం కోసం కూడా సామాజికబాధ్యతతో వ్యవహరిస్తారనే విశ్వాసంతో పట్టణ బ్రాహ్మణపరిషత్ అధ్యక్షుడిగా అవకాశం లభించింది. సామాజికసేవలతో పాటు ఆధ్యాత్మికచింతన, అదేవిధంగా గాయకుడిగా ఆయనకు ప్రత్యేకగుర్తింపు ఉంది. బ్రాహ్మణపరిషత్ పట్టణ అధ్యక్షుడిగా సుజీవన్ వావిలాల ఎంపికపట్ల పలువురు హర్షం వ్యక్తంచేశారు.

సిల్క్ రీలింగ్ యూనిట్‌ను సందర్శించిన ఉద్యానవనశాఖ డైరెక్టర్

షాద్‌నగర్, జనవరి 22, ప్రభాతవార్త:

రంగారెడ్డిజిల్లా షాద్‌నగర్‌పట్టణంలోని ప్రభుత్వ సిల్క్ రీలింగ్ యూనిట్‌ను రాష్ట్ర ఉద్యానవనశాఖ డైరెక్టర్ యాస్మిన్ బాషా బుధవారం సందర్శించారు. అదేవిధంగా ఫరూఖ్‌నగర్‌మండలంలోని కొండన్నగూడలోగల ఎం.వెంకట్ రెడ్డికి చెందిన రీలింగ్ యూనిట్‌ను కూడా ఆమె సందర్శించారు. వీటితో పాటు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, జీడిమెట్ల నుంచి కూరగాయలు, పూల సాగు కోసం రాయితీ పొందిన రైతు పత్యానాయక్‌కు చెందిన పంటలను కూడా ఉద్యాన సంచాలకులు పరిశీలించారు. ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామానికి చెందిన మనోహర్‌రెడ్డి, నరసింహ్మారెడ్డిలు సాగుచేస్తున్న ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్‌ను సందర్శించి, ఆయిల్ ఫామ్ పంటలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పలు సూచనలు చేశారు. ఉద్యాన సంచాలకులు డ్రిప్‌కు సంబంధించి 1200హెక్టార్ల అదనపులక్ష్యాన్ని అధికారులకు కేటాయించారు.

ఈకార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమశాఖ అధికారి సురేష్, సహాయ ఉద్యానవనసంచాలకులు కె.కిషన్, పట్టుపరిశ్రమ జాయింట్ డైరెక్టర్ లత, అసిస్టెంట్ సెరికల్చర్ అధికారి నాగరత్న, ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలు బయట ఉండొద్దు...

దుద్యాల్, జనవరి 22, ప్రభాతవార్త:

పాఠశాలకు వెళ్లి విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన వయసులో పిల్లలు బడి బయట ఉండకూడదని దుద్యాల్ మండల సిఆర్పి రాందాస్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ముచ్చుగుంటు తండాలో మేనక 4వ తరగతి, అమృత, 6వ తరగతి చదువుతున్న విద్యార్థులు బడి మానేసి ఇంటి బయట ఉంటున్నారని అన్నారు. వారి తల్లిదండ్రులతో మాట్లాడి వారిని పాఠశాలకు పంపించాలని కౌన్సిలింగ్ చేయడం జరిగిందన్నారు.

ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్న అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

దుద్యాల్, జనవరి 22, ప్రభాతవార్త:

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్‌జిల్లా అదనపుకలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. బుధవారం మండలంలోని గౌరారం గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు ఆయన హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారి గ్రామాల్లోనే పథకాలకు అర్హులను ఎంపిక చేసుకొనే అవకాశం ప్రభుత్వం కల్పించిందని అన్నారు. అందుకుగాను ప్రజలు అర్హులను అందరిముందే నిర్ణయించుకోవచ్చు అన్నారు. సభలు జరుగుతున్నప్పుడు ప్రజలు గొడవలు చేసుకోకుండా సామరస్యంగా జరుపుకోవాలని అన్నారు. తహసిల్దార్ కిషన్ చిల్ముల్ మైలారం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు హాజరయ్యారు.

ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భరత్, ప్రత్యేక అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఉప తహసిల్దార్ వీరేష్ బాబు, ఏవో హిమబిందు, ఏఈఓ భావన, నాయకులు సీసీ వెంకటయ్య, పులిందర్ రెడ్డి, అజ్మీర్, అంజనేయులు గ్రామప్రజలు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

బొంరాస్‌పేట్, జనవరి22, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎన్కెపల్లిలో తహసీల్దార్ పద్మవతి అధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ గ్రామసభను నిర్వహించారు. రెండవ రోజు కూడా పలుగ్రామాలలో అధికారులు గ్రామసభలను నిర్వహించి ప్రజలనుండి దరఖాస్తులను స్వీకరించారు. అర్హులైన నిరుపేదలకు కొత్తగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల మంజూరు వంటి పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని అన్నారు.

ఈ నెల 21నుండి 24వతేదివరకు ప్రతి గ్రామపంచాయతీలో అధికారులతో గ్రామసభ లను నిర్వహించడం జరుగుతుందని అర్హులైన నిరుపేదలు ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రేషన్‌కార్డులో కొత్తగా మార్పులుచేర్పులు ఉంటే చేసుకోవాలని, ఇండ్లులేని వారు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వివిధశాఖల అధికా రులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు

బొంరాస్‌పేట్, జనవరి 22, ప్రభాతవార్త:

మండలపరిధిలోని ఎన్కెపల్లిలో తహసీల్దార్ పద్మావతి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ గ్రామసభను నిర్వహించారు. రెండవ రోజు కూడా పలుగ్రామాలలో అధికారులు గ్రామసభలను నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. అర్హులైన నిరుపేదలకు కొత్తగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల మంజూరువంటి పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వసంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని అన్నారు. ఈనెల 21నుండి 24వ తేదివరకు ప్రతి గ్రామపంచాయతీలో అధికారులతో గ్రామసభలను నిర్వహించడం జరుగుతుందని అర్హులైన నిరుపేదలు ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రేషన్‌కార్డులో కొత్తగా మార్పులుచేర్పులు ఉంటే చేసుకోవాలని, ఇండ్లులేని వారు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు, గ్రామాలప్రజలు పాల్గొన్నారు.

రోడ్డుభద్రత నియమాలు పాటించాలి

–ఎస్సై జివి సత్యనారాయణ కోడంగల్

కొడంగల్ రూరల్, జనవరి 22, ప్రభాతవార్త:

సురక్షిత ప్రయాణానికి రోడ్డుభద్రత నిబంధనలు పాటించాలని ఎస్సై జివి సత్యనారాయణ అన్నారు. బుధవారం కోడంగల్ లో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని పోలీస్‌స్టేషన్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. అధికవేగం ప్రమాదానికి కారణం అవుతుందన్నారు. వాహనదారులు చేసే చిన్నచిన్న తప్పిదాలు వారి జీవితాలను తలకిందులు చేస్తాయన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం బాధ్యతగా భావించాలన్నారు.

లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు

కొందుర్గు జనవరి 22. ప్రభాతవార్త:

రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ, ఉపాధిపథకాలన్నీ అర్హులైన లబ్ధిదారులందరికీ అందుతాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం అయన మండలపరిధిలోని ప్రతాప్‌పూర్‌గ్రామంలో ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలైన లబ్ధిదారులకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను అందిస్తామన్నారు. అందరికీ అందుతాయి అన్నారు. ఈకార్యక్రమంలో కమిటీ చైర్‌పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, తాసిల్దార్ రమేష్‌కుమార్. వ్యవసాయ ఏడి రాజారత్నం, తాజా మాజీ ఎంపిటిసి మంజుల, మల్లేష్‌గౌడ్, పురుషోత్తంరెడ్డి, గోవర్ధన్‌గౌడ్, జితేందర్‌రెడ్డి, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డులు, ఇళ్లస్థలాల కోసం 300 దరఖాస్తులు

శంషాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తున్నది. నాల్గవ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ జహంగీర్‌ఖాన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మా మహేందర్‌రెడ్డి కమిషనర్ సుమన్‌రావు తదితరులు పాల్గొన్నారు. వార్డుపరిధిలోని ప్రజలు రేషన్‌కార్డులు, ఇళ్లస్థలాలు. ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని కోరుతూ 300మంది దరఖాస్తులు చేసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులకు అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని కౌన్సిలర్ మహమ్మద్ జహంగీర్‌ఖాన్ తెలిపారు. చైర్‌పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి కమిషనర్ సుమన్‌రావుల సహకారంతో అందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తానని జహంగీర్‌ఖాన్ తెలిపారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ రాములు, బిల్‌కలెక్టర్ రాఘవేందర్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభ బహిష్కరణ..కాంగ్రెస్ నేతల నిరసన

శామీర్‌పేట్, జనవరి 22, ప్రభాతవార్త:

మేడ్చల్‌జిల్లా మూడుచింతలపల్లిమండలం ఉద్దెమర్రిలో బుధవారం గ్రామ సభను కాంగ్రెస్‌పార్టీ నాయకులు బహిష్కరించారు. అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు కేటాయించకుండా బిఆర్ఎస్ నాయకులుకు ఇండ్లు మంజూరు చేయడంపై కాంగ్రెస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. మూడుచింతలపల్లిమండలం ఉద్దెమర్రిలో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభను కాంగ్రెస్ నాయకులు బహిష్కరించి నిరసన తెలిపారు. గ్రామసభలో అధికారులు ఎంపికైన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల వివరాలు తెలియజేస్తుండగా సభ జరుగనిచ్చేది లేదని నాయకులు బీష్మించుకొని బైఠాయించారు. అధికారులు, పోలీసులు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికి ఫలితం లేకపోవడంతో గ్రామసభను వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఉద్దెమర్రి మాజీ సర్పంచ్ వెంకటేశ్, విష్ణుగౌడ్‌లు మాట్లాడుతూ ఉద్దెమర్రి పంచాయతీ కార్యదర్శి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. బిఆర్ఎస్‌కు చెందిన ధనవంతులకు ఇందిరమ్మఇండ్లు మంజూరుచేయించి అవినీతికి పాల్పడ్డారని ధ్వజమెత్తారు. కార్యదర్శి బిఆర్ఎస్ నేతలతో కుమ్మక్కై కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపిడిఓ వత్సలాదేవి, ఎంపిఓ మంగతయారు, కార్యదర్శి మోహన్‌సింగ్, ఏఓ రవి, గిర్దావర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రి ఉద్యోగులు సమయపాలన పాటించాలి

–జిల్లా వైద్యాధికారి రఘునాథస్వామి

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 22, ప్రభాతవార్త:

వైద్యులు సమయపాలన పాటించాలని జిల్లావైద్యాధికారి టి.రఘునాథస్వామి ఆస్పత్రి ఉద్యోగులను హెచ్చరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి బుధవారం ఆకస్మికపర్యటనచేసి పలు ఆరోగ్యకేంద్రాలను తనిఖీ చేశారు. పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతోపాటు చెంగిచెర్లలోని భగత్‌సింగ్‌నగర్‌లోని బస్తీదవాఖాన, మేడిపల్లిలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను జిల్లా వైద్యాధికారి సందర్శించి తనిఖీ చేశారు. ఆస్పత్రుల్లో గర్భిణీల పరీక్షలు, ప్రసవాలు, ల్యాబ్‌సేవలు, రోగ నిర్ధారణ, ఫార్మసీ స్టాక్‌లు, టీకాలు, మందులనిల్వను పరిశీలించారు. రోగులకు అవసరమైన మందులను డ్రగ్స్ స్టోర్‌నుండి సేకరించాల్సిందిగా ఆస్పత్రి వైద్యులకు సూచించారు. ఈసందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల వైద్యసేవలు ప్రజలకు అందించాలని రోగులపట్ల వివక్ష, నిర్లక్ష్యం చూపితే సదరు ఉద్యోగులను ఉపేక్షించబోమని అన్నారు. ఉద్యోగులకు తమవిధులకు సమయపాలన తప్పక పాటించాలని కోరారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం చూపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సంక్షేమ పథకాలకు ధరఖాస్తు చేసుకొని లబ్దిపొందండి

ఘట్‌కేసర్, జనవరి 22, ప్రభాతవార్త:

రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్‌చైర్‌పర్సన్ ముల్లి పావనిజంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్‌పరిధిలోని 7నుంచి 12వార్డులలో బుధవారం కౌన్సిలర్లు, వార్డు అధికారుల ఆధ్వర్యంలో వార్డుసభలు జరిగాయి. అవుషాపూర్, ఘణాపూర్‌లలో అధికారులు గ్రామసభలు నిర్వహించి ప్రజలనుంచి దరఖాస్తులు స్వీకరించారు. 8వవార్డులోని కొండాపూర్‌లో ప్రజలనుంచి అధికారులు, ప్రజాప్రతినిధులకు తీవ్రనిరసన వ్యక్తం అయ్యింది. దీంతో ఇందిరమ్మకమిటీ సభ్యులకు, బిఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. 11వ వార్డు రేషన్‌కార్డుల కోసం ప్రజలు అధికారులను నిలదీశారు. దీంతో ఎస్ఐ నర్సింహ్మ, సిబ్బంది వచ్చి ప్రజలను శాంతింప జేశారు. ఇందిరమ్మఇండ్లు, రేషన్‌కార్డుల కోసం జనాలు దరఖాస్తులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ఎల్.గీతారెడ్డి, తహశీల్దార్ డిఎస్.రజని, మున్సిపల్ కమిషనర్ బి.చంద్రశేఖర్‌గుప్త, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు సల్లూరి నాగజ్యోతి, చిల్కూరి హేమలత, బర్ల శశికళ, కడుపొల్ల మల్లేశ్, మేకల పద్మారావు, కుతాడి రవీందర్, కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె.శౌకత్‌మియా, మేనేజర్ వెంకటరెడ్డి, నాయబ్ తహశీల్దార్ టి.రాజేందర్, ఎంపిఓ రవినాయక్, ఏఓ ఎంఏ.బాసిత్, ఏఈఓ జగదీష్, పంచాయతీ కార్యదర్శులు కవిత, మాజీ సర్పంచులు వేములమమతగౌడ్, నానావత్ రూప్‌సింగ్‌నాయక్, మాజీ ఎంపిటిసిలు కొట్టి గోపాల్‌రెడ్డి, చిల్కూరి గోపాల్‌రెడ్డి, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిళ్ల ముత్యాలుయాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు కొరుబోతు నాగరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, మాజీ ఉపసర్పంచులు వేముల పరమేశ్‌గౌడ్, ఎలసాని అయిలయ్యయాదవ్, మాజీ వార్డుసభ్యులు బొడిగె శ్రీనివాస్‌గౌడ్, బర్ల దేవేందర్, బర్ల అనిత, ఫైళ్ల లత, గుర్జకుంట నర్సింహ్మ, సల్లూరి నర్సింగ్‌రావు, నానవత్ సురేశ్‌నాయక్, వేముల శంకర్‌గౌడ్, చిలుగూరి భాస్కర్, బొంత వెంకటేశ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎంఏ.అబ్దుల్‌ఖయ్యూమ్, కొమ్మిడి శివప్రదీప్‌రెడ్డి, తోక రాజు, మాత్కుపల్లి శ్రీనివాస్,

పిట్టలగూడెంలో పల్లె వెలుగు బస్సు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

పల్లె వెలుగు బస్సు ప్రారంభం .. హర్షం వ్యక్తం చేసిన గ్రామీణులు

నందిగామ జనవరి 22 ప్రభాతవార్త ఆర్టీసీ ప్రగతిలో షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరో అడుగు ముందుకు వేశారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామి మేరకు షాద్నగర్ డిపో నుండి. పల్లె వెలుగు బస్సును నడిపి చేతల ఎమ్మెల్యేగా రుజువు చేసుకున్నారు. షాద్నగర్ నుండి దూసకల్ ,జెపి దర్గా, ఇమ్ముల్ నర్వ, వయా మేకగూడ , సంఘీ గూడ మీదుగా పిట్టలగూడ వరకు పల్ల వెలుగు బస్సును లాంఛనంగా ప్రారంభించి పూజలు చేశారు. ఎన్నికల సమయంలో పిట్టలగూడ గ్రామస్తులు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని అప్పట్లో ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం పల్లె వెలుగు బస్సు నడపడం పట్ల గ్రామీణులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకల్లో షాద్నగర్ డిపో మేనేజర్ ఉష, ఆర్టీసీ సిబ్బంది అర్జున్, నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు, మాజీ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, దేవల్లె కుమార్ గౌడ్, మేకగూడ మాజీ సర్పంచ్ పాండురంగారెడ్డి, ఏఎంసి డైరెక్టర్ సి, నర్సింలు,సుక్యనాయక్, గంగిశెట్టి శ్రీశైలం, గంగిశెట్టి ప్రవీణ్, శివ గళ్ళ సుమన్ ,యాదగిరి, చించేటి కృష్ణ, ఎర్రగారి రమేష్ , మల్లేష్ , నరేష్ , నరేందర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

సదరము క్యాంపును సద్వినియోగం చేసుకోండి : ఏపీఎం

నవాబుపేట జనవరి 22,ప్రభాతవార్త : మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన అంగవైకల్యం కలిగిన వారు దృవీకరణ పత్రం కోసం ప్రభుత్వం నిర్వహించే సదరము క్యాంపులో పరీక్షలు చేయించుకోవాలని ఐకేపీ ఏపీఎం మంజులవాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెల 28 న వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో అందులకు, 30 న అంగవైకల్యం పరీక్షలకోసం క్యాంపు నిర్వహిస్తారని అన్నారు. తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో 24 న అంగవైకల్యం, 29 న చెవుడు, మూగ, 30 న బుద్ధిమాద్యం గలవారు హాజరై పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. ఈ పరీక్షలకు వెళ్ళాలనుకున్న వారు నేటి నుండి మీసేవలో స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. ఇదివరకే స్లాట్ బుక్ చేసుకున్నవారు నిర్దేశించిన తేదిల్లో సంబందిత ఆసుపత్రుల్లో హాజరు కావాలని ఆమె తెలిపారు.

ఫోటోరైటప్.ఏజిఎల్1ః 6వవార్డులో టి.ఆచారి, పాలకవర్గంతో కలిసి సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న చైర్మన్ రాంపాల్‌నాయక్

రూ. 84లక్షలతో అభివృద్ధి పనులు

ఆమనగల్లు, జనవరి 20, ప్రభాతవార్త: మున్సిపాలిటీ జనరల్ ఫండ్ రూ.84లక్షలతో సీసీరోడ్లు, అంతర్గత మురుగుకాల్వల నిర్మాణం చేపడుతున్నట్లు చైర్మన్ రాంపాల్‌నాయక్ అన్నారు. అన్ని వార్డులకు సమాన ప్రాధాన్యత కల్పించి నిధులు కేటాయించామని, దశల వారీగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన వివరించారు. బుధవారం ఆమనగల్లు పట్టణంలోని 6వ వార్డులో రూ.5లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను స్థానిక కౌన్సిలర్ దివ్యశ్రీకాంత్ సింగ్ ఆయన ప్రారంభించారు. జాతీయ ఓబీసీ కమీషన్ మాజీ సభ్యుడు, బీజేపీ రాష్ట్ర నాయకుడు తల్లోజు ఆచారి, మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు హాజరైనారు. ఈసందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యతనిచ్చినట్లు చైర్మన్ తెలిపారు. కోట్ల నిధులు వెచ్చించి పట్టణంతోపాటు మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలలో సీసీరోడ్లు, అంతర్గత మురుగుకాల్వలతో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఆచారి కొనియాడారు. సీసీరోడ్డు నిర్మాణంతో అంతర్గత రహదారుల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు స్థానిక కౌన్సిలర్ దివ్యశ్రీకాంత్‌సింగ్ తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆమె వివరించారు. కార్యక్రమంలో కండే హరిప్రసాద్ గారు కౌన్సిలర్ విజయ్ కృష్ణ, శ్రీశైలం యాదవ్, చెన్నకేశవులు, కో ఆప్షన్ మెంబర్ శ్రీధర్, బూత్ అధ్యక్షులు పాలాది శ్రీనివాస్, గుజ్జరి శ్రీను,ఉపాధ్యక్షులు కామోజీ సాయికుమార్ బిజెపి నాయకులు రాంరెడ్డి,శ్రీశైలంయాదవ్, గజ్జె బాలకృష్ణ,సుభాష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

శ్రీపబ్బతి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపనకు రావాలి

ఆమనగల్లు, జనవరి22, ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణ సమీపంలోని శ్రీకాటమయ్యగుట్టపై కంఠమహేశ్వరస్వామి ఆలయంలో జనవరి 30,31 తేదీలలో జరిగే శ్రీపబ్బతి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొనాలని ఆమనగల్లు గౌడ సంఘం ప్రతినిధులు కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయ ణరెడ్డిని ఆహ్వానించారు. బుధవారం గౌడ సంఘం తాలూకా అధ్యక్షు డు, ఆలయ చైర్మన్ చుక్క అల్లాజీగౌడ్, రాష్ట్ర సంఘం ప్రతినిధి యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, ఆమనగల్లు మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చుక్క నిరంజన్‌గౌడ్‌లు బుధవారం నగరంలోని ఎమ్మెల్యే నివాసంలో మార్యద పూర్వకంగా కలుసుకుని ఆహ్వాన పత్రికను అందజేశారు. కంఠమేశ్వర దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గంగా రవీందర్ గౌడ్, కంఠమేశ్వర దేవాలయ కమిటీ ఆర్థిక కార్యదర్శి గజ్జె పెద్దబా లకృష్ణగౌడ్, ఆమనగల్లు మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు చుక్క నిరంజన్ గౌడ్, ఆమనగల్లు మున్సిపాలిటీ గౌడ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గోదా సతీష్ గౌడ్ పాల్గొన్నారు

రసాబాసగా గ్రామ సభలు

సోమారంలో అధికారులను నిలదీసిన ప్రజలు

సోమారంలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

మేడ్చల్, జనవరి 22, ప్రభాతవార్త ః మేడ్చల్ మండలంలో బుధవారం నిర్వహించిన గ్రామ సభలు రసాబాసగా కొనసాగాయి. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న నాలుగు పథకాలు అమలుకు ఎంపిక చేసిన అర్హుల జాబితాను అధికారులు ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు వివరించారు. ఈ సభలను బుధవారం మండలంలోని డబిల్‌పూర్, సోమారం, ఎల్లంపేట్, రాజబొల్లారం, రాజబొల్లారం తండాలో గ్రామ సభలు, మేడ్చల్ మున్సిపాలిటీ, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో వార్డు సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు బరోస, ఇందిరమ్మ ఇండ్ల, రేషన్ కార్డుల లబ్దిదారుల జాబితాను చదివి వినిపించగా ప్రజలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ అర్హులైన వారి పేర్లు జాబితాలో లేవని ప్రశ్నించి అధికారులను నిలదీశారు. ప్రత్యేకంగా సోమారం గ్రామంలో అధికారులను యువకులు, ప్రజలు నిలదీయడంతో నిమ్మకుండిపోయారు. నిరుపేదల పేర్లు పథకాల జాబితాలో లేవని, గ్రామానికి సంభందం లేని వారి పేర్లు ఉండటమేమిటని ద్వజమెత్తారు. గ్రామంలో పర్యటించి, పరిశీలించిన తర్వాతనే పేర్లు ఫైనల్ చేయాలని, ఎంతో మంది నిరుపేదలు ఉన్నారని, వారందరికి పథకాలు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. గ్రామేతర వారి పేర్లను జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. గ్రామ సభల్లో అధికారులు, రెవన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

కరీంపూర్ గ్రామంలో గ్రామసభలో ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

జైత్వారం గ్రామంలో జరిగిన గ్రామ సభకు హాజరైన ప్రజలు

పెద్దతుండ్ల ప్రజాపాలన గ్రామ సభలో మాట్లాడుతున్న ఇబ్రహీంపట్నం డిప్యూటి తహసీల్దార్ శ్రీనివాస్

రెండవరోజు ప్రశాంతంగా గ్రామసభలు

నవాబుపేట జనవరి 22,ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమం బుధవారం రెండవరోజు మండల పరిధిలోని గంగ్యాడ, గుల్లాగూడ, మీనపల్లికలాన్, మూభారక్‌పూర్, తిమ్మారెడ్డిఎల్లి, వట్టిమీనపల్లి గ్రామాల్లో గ్రామసభలు ప్రశాంతంగా నిర్వహించారు. ప్రజలు వారికి కావాల్సిన వాటికోసం నిర్దేశించిన దరఖాస్తు నమూనా పత్రంలో వివరాలు పొందుపరిచి అధికారులకు అందజేశారు. అక్నాపూర్‌లో రైతుబరోసా కోసం 4 , ఇదిరమ్మ ఆత్మీయబరోసా కోసం 5, రేషన్ కార్డుల కోసం 171, ఇళ్ళ కోసం 13 మొత్తం 193 దరఖాస్తులు అందాయి. గంగ్యాదలో రేషన్ కార్డుల కోసం 27, ఇందిరమ్మ ఇళ్ళ కోసం 4 మొత్తం 31, గుల్లాగూడలో ఇదిరమ్మ ఆత్మీయ బరోసా కోసం 1,రేషన్ కార్డుల కోసం 42, మొత్తం 43, మీనపల్లికలాన్‌లో రేషన్ కార్డుల కోసం 58, ఇందిరమ్మ ఇళ్ళ కోసం 25, మొత్తం 83, మూభారక్‌పూర్‌లో రైతుబరోసా 6, ఇదిరమ్మ ఆత్మీయబరోసా 10, రేషన్ కార్డుల కోసం105, ఇందిరమ్మ ఇళ్ళ కోసం 7 మొత్తం 128, తిమ్మారెడ్డిపల్లిలో రేషన్ కార్డు కోసం 1, రేషన్ కార్డుల కోసం 55, ఇందిరమ్మ ఇళ్ళ కోసం 3 మొత్తం 59, వట్టిమీనపల్లిలో రేషన్ కార్డు కోసం 1, ఇళ్ళ కోసం 6 మొత్తం 7 దరఖాస్తులు అందాయి. రెండవ రోజు అన్ని గ్రామల్లో రైతుబరోసా కోసం 10, ఇదిరమ్మ ఆత్మీయబరోసా కోసం 17, రేషన్ కార్డుల కోసం 459, ఇందిరమ్మ ఇళ్ళ 58 ఏడు గ్రామాల్లో అన్ని రకాల దరఖాస్తులు మొత్తం 544 దరఖాస్తులు గ్రామసభల్లో అందాయి. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారులు తహశీల్దార్ జయరాం, ఎంపీడీవో అనురాధ, ఉపతహశీల్దార్ శ్రీలత, పంచాయతీ కార్యదర్శులు రాజ్యలక్ష్మీ, ప్రవీణ, వరలక్ష్మీ, వేణుకుమార్, శోభ, గీత, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

కరీంపూర్ గ్రామ సభలో రసభస

కోట్‌పల్లి,జనవరి 22,ప్రభాతవార్త; కోట్‌పల్లి మండల పరిధిలోని కరీంపూర్ గ్రామంలో బుధవారం నాడు నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభ కార్యక్రమంలో గందరగోళ పరిస్థితి నెలకొంది ఇందిరమ్మ ఇండ్లు మంజూరు విషయంలో సరైన లబ్దిదారులు పేర్లు రాకపోవడంతో ఇండ్లు ఉన్నవాళ్ళకే మళ్ళి ఇందిరమ్మ ఇండ్లు పేర్లు రావడంతో గ్రామస్థులు అధికారులను ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు అందరికి చేరే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్రం ప్రభుత్వం చేస్తున్న సర్వే అనంతరం రసభసగా మారుతున్నాయి.తహశీల్దార్ శ్రీనివాస్ గ్రామస్థులకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డు, పేర్లు లేకునా మళ్ళి దరఖాస్తులు చేసుకోవాలని గ్రామస్థులకు చెప్పిన వినకుండా ఆందోళన చేశారు.

కందుకూరులో..

కందుకూరు, జనవరి 22, ప్రభాతవార్త: కందుకూరు మండలంలో ప్రజా సంక్షేమ పథకాలపై జరుగుతున్న గ్రామ సభలలో మిశ్రమ స్పందన కనిపిస్తుంది. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందినవారు అనందంగా ఉంటున్నా అందనివారు నిట్టూ రుస్తున్నారు. ప్రజా పాలన సందర్భంగా రేషన్‌కార్డులు, ఇందిరమ్మఇండ్లు, ఇంటికరంటు బిల్లులు మాఫి, వంటింటి సిలిండర్ పైన సబ్సిడి వంటి కార్యక్రమాలకు లబ్దిదారులనుండి దరకాస్తులు తీసుకున్నా చాలామందికి లబ్దిచేకూరలేదని ప్రస్తుతం జరు గుతున్న గ్రామసభలలో ప్రజలు మళ్లీ దరకాస్తు చేసుకోవలసి వస్తుందని అధికారుల కు విన్నవించుకుంటున్నారు. దానితోపాటు కొంతమంది రైతులు తమకు రుణమాఫి కాలేదని రైతుబందు రావడంలేదని అదికారులకు విన్నవిస్తున్నారు. ఈ విషయాలపై అధికారులు స్పందిస్తు ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ అత్మీయ బరోసా, తదితర రైతు బరోసాలపైన కార్యక్రమం జరుగుతుందని తమ వద్దఉన్న సమాచారంతో మామ్రే సమాదానం ఇవ్వగలమని అధికారులుదాటవేత దోరణితో కార్యక్రమాలను ముందుకు తీసుకువెలుతున్నారు. బుదవారం మండల పరిదిలోని దెబ్బడగూడ, జైత్వారం బైరాగిగూడ, కటికపల్లి, కొత్తూరు, సార్లరావులపల్లి, అకులమైలారం, చిప్పలపల్లి, మురళీనగర్, జబ్బార్‌గూడ, గామాలలోగ్రామసభలు క్లస్టర్ ఇంచార్జీల అద్వర్యంలో గ్రామపంచాయతీ స్పెషల్ అఫీసర్‌ల సమక్షంలో నిర్వహించడం జరిగింది.

ఇబ్రహీంపట్నంలో..

ఇబ్రహీంపట్నం, జనవరి 22, ప్రభాతవార్త : ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేశామని ఇబ్రహీంపట్నం డిప్యూటి తహసీల్దార్ శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. ఈ సందర్భంగా పెద్దతుండ్ల గ్రామ ప్రత్యేకాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ..ప్రభుత్వ పథకాల మంజూరు నిరంతర ప్రక్రియ అని చెప్పారు. నాలుగు పథకాల లబ్దిదారుల జాబితా చదివి వినిపించారు. గ్రామంలో 624 మంది ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకోగా 187 మంది అర్హులయ్యారు. గ్రామంలో 2317.2 ఎకరాలు రెవెన్యూ భూమి ఉండగా సాగుకు యోగ్యమైన 2282.1 ఎకరాల భూమిని అధికారులు గుర్తించారు. గ్రామ పంచాయితీ అధికారులు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తలకొండపల్లి

తలకొండపల్లి జనవరి 22;ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభ లు బుధవారం కొనసాగాయి .మండలంలోని మాదాయిపల్లి, పచౌదర్పల్లి ,రాంపూర్ ,వీరన్నపల్లి ,తుమ్మలకుంట తండా ,బాల్సులపల్లి ,వెంకటాపుర తండాల లో గ్రామసభలు నిర్వహించారు.భాగంగా ఈరోజు తలకొండపల్లి మండలంలోని మ్టదయపల్లి గ్రామంలో జరిగింది ఈ కార్యక్రమాన్ని ఎ్ల రఘు సార్ శిరీష గారు గ్రామ పంచాయతీ సెక్రెటరీ మహేష్ సర్ లక్ష్మయ్య రాణి గారు మాట్లాడుతూ రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు,మరియు కాంగ్రెస్ ప్రజాపాలన 6గ్యారంటీల ను కూడా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వడం జరుగుతుంది కాబట్టి ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు ఇవి నిరంతర ప్రక్రియ అని క్లుప్తంగా వివరిస్తూ , గ్రామసభలో ప్రసంగించడం జరిగింది ఎంపీడీఓ శ్రీకాంత్,తహసీల్దార్ నాగార్జున,ఎంపీ ఓ రఘు,ఏవోరేణుక చక్రవర్తి తోపాటు మదయపల్లి ముఖ్య నాయకులు మధిగట్ల రామస్వామి,మధిగట్ల యాదయ్య ,చిల్కం ఆంజనేయులు ,బయ్య రవికుమార్, బాబా, తుడుంభాస్కర్, తుడుం సుల్తాన్, ఆయిల్ కృష్ణయ్య, బయ్య నిరంజన్, బయ్య గౌరయ్య, భూషమోని చంద్రమోళి, చిల్కం రవికుమార్ ,ముదిగొండ పెంటయ్య, బయ్య శ్రీను, ఆవుల రవి ,ముదిగొండ పరుశరములు, తుడుం చంద్రయ్య, ముదిగొండ లక్ష్మయ్య, బాల్ నాగయ్య,చిల్కం పుల్లయ్య బయ్య చిన్న రాములు, మధిగట్ల నారాయణఅధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

కొడంగల్‌లో..

కొడంగల్,జనవరి 22ప్రభాతవార్త అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిండమే ప్రభుత్వ లక్ష్యమని తహశీల్దార్ విజయ్‌కుమార్ అన్నారు.బుధవారం కొడంగల్ మండల పరిధిలోని ఉడిమేశ్వరం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుంచి అమలు చేయనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్ళు,కొత్త రేషనప్ కార్డుల పంపిణీ తదితర సంక్షేమ పథకాలను లబ్దిదారులకు అందించడం జరుగుతుందన్నారు.అలాగే సాగు భూములకే రైతు భరోసా అందించడం జరుగుతుందన్నారు.భూమి లేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ప్రభుత్వం రూ.12వేల ఆర్థిక సహాయం చేస్తుందన్నారు. కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసాకు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమీషనర్ బలరాం నాయక్, వివిధ శాఖల అధికారులతో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్‌లు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

మాడ్గుల, ప్రభాత వార్త : ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందడమే లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలంలోని అవురు పల్లి గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలుకు గ్రామసభలు నిర్వహించి అర్హులైన వారిని గుర్తించి సంక్షేమ పథకాలు అందించాలని విధంగా ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామసభలు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు.13 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరిస్తూ అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లబ్ధిదారుల ఎంపిక పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నాం అని తెలిపారు.ప్రభుత్వం పథకాలు అమలు నిరంతర ప్రక్రియ అని ఎవరు ఆందోళన చెందకూడదు అని వారు ప్రజలకు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు రానివారు మరల దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేసుకున్న తర్వాత వాటిని పరిశీలించి అర్హులైన వారికి ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించే విధంగా చూడాలని ఆయన అధికారులకు ఆదేశించాడు.

కళాశాల నిర్మాణానికి రూ.లక్ష విరాళం

టీఎన్జీవోస్ నేత దాత వెంకట్‌రెడ్డి ఔదార్యం

ఎమ్మెల్యే శంకర్‌కు విరాళాన్ని అందజేస్తున్న దాత వెంకట్‌రెడ్డి

షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 22) : దాతల సహకారం 50శాతం ఉంటే వందశాతం కళాశాలను తన సొంత ఖర్చులతో పూర్తి చేస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మాజీ టీఎన్జీవోస్ నియోజకవర్గ అధ్యక్షుడు మల్కయ్యగారి వెంకట్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని నగదు రూపంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ కళాశాలకు దాతల సహకారం మరువలేనిదని అన్నారు. ఔదార్యంతో లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చిన దాత వెంకట్‌రెడ్డిని ఆయన అభినందించారు. కళాశాల నిర్మాణానికి సహకరించేలా దాతలను చైతన్య పరచాలని కోరారు. దాత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తాను చదువుకున్న కళాశాలకు ఎంతో కొంత చేయాలనే ఉద్దేశంతో విరాళాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు కేపీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంధ్రాతి బాల్‌రాజ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా అవసరాలకు ప్రతిఫలంగా డ్రైనేజీ పనులు

డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్

కొత్తూర్, జనవరి 22, ప్రభాతవార్త : కొత్తూర్ పురపాలక సంఘం పరిధిలోని 11వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. బుధవారం కొత్తూర్ పురపాలికలో 11వ వార్డులో పశువుల దవాఖాన నుండి అంబేద్కర్ విగ్రహం వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు మున్సిపాల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ....మున్సిపాలిటీని అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందన్నారు. ఈ పనులు రూ.5లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టడం జరిగిందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక వసతుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. ఈ డ్రైనేజీ వ్యవస్థ పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచడంతో పాటు ప్రజలకు అనేక రకాలుగా ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.బాలాజీ, కౌన్సిలర్లు మాదారం నర్సింహా, బ్యాగరి ప్రసన్నలతయాదయ్య, కోస్గి శ్రీనివాస్ దేవేందర్‌యాదవ్, కృష్ణయ్య, రాజు, గ్రామస్థులు ఉన్నారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రాణాలు కాపాడుకోండి

ఎస్సై శ్రీకాంత్, మండల అధికారులు

తలకొండపల్లి జనవరి 22; ప్రభాతవార్త

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత చర్యలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని, తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్, మండల విద్యాధికారి చెంప్లా నాయక్ అన్నారు. బుధవారం తలకొండపల్లి మండల కేంద్రంలో రోడ్డు వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకునే విద్యార్థులకు మోటార్ వాహనాలు ఇవ్వరాదని, మోటర్ వెహికల్ నడుపుకుంటూ సెల్ఫోన్లో మాట్లాడుకుంటూ డ్రైవింగ్ చేయకూడదని దానివల్ల అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారన్నారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కలిసి స్థానిక వివేకానంద విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి ప్రయాణికులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై శ్రీకాంత్, ఎంఈఓ చంప్లా నాయక్, తాసిల్దార్ నాగార్జున, ఎంపీడీవో శ్రీకాంత్ , తలకొండపల్లి మాజీ సర్పంచ్ పెరుమాల లలిత జోతయ్య, ఎంపీడీవో శ్రీకాంత్ కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత కోచింగ్‌కు అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలి

జిల్లా మైనార్టీ శాఖ అధికారి కె.నవీన్ కుమార్‌రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జనవరి 22 ప్రభాతవార్త : జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనార్టీ విద్యార్థులకు(క్రైస్తవులు, ముస్లీం, సిఖ్స్, ఫర్షియన్లు, జైనులు, జైనులు, భౌద్దులు) తెలంగాణ ప్రభుత్వం విడుదల చేస్తున్న వివిధ రకాల ఉద్యోగ నియామకాలకు సంబంధించి నిర్వహిస్తున్న పరీక్షలకు హాజరవుతున్న మైనార్టీ విద్యార్థులకు(గ్రూపు 1, 2, 3, 4), ఆర్‌ఆర్‌బి, ఎస్‌ఎస్‌సి మరియు బ్యాంకింగ్, సర్వీసుల నియామక) కొరకు 4 నెలల ఉచిత కోచింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ఆసక్తిగల అభ్యర్థులు తమ ఆధార్‌కార్డ్, విద్యా,ధృవీకరణ పత్రాల కాపీలతో పాటు వారి బయో డేటా, రెండు ఫోటోలతో దరఖాస్తు చేసుకోవచ్చనాన్నరు. దరఖాస్తులను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం, 2ఫ్లోర్ ఇంటిగ్రేటెడ్ కలెక్టర్ కాంప్లెక్స్, కొంగరకలాన్, ఇబ్రహీంపట్నం నందు వచ్చేనెల 15వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

ట్రాఫిక్ నియమాలు ప్రతి వ్యక్తికి జీవిత రక్షణ

రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

కొత్తూర్, జనవరి 22, ప్రభాతవార్త : రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చని ఇన్స్పెక్టర్ నరసింహారావు అన్నారు. బుధవారం కొత్తూర్ పురపాలికలో పోలీస్‌శాఖ ఇన్స్పెక్టర్ నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్ పాల్గొని వేలాదిమంది విద్యార్థులతో ర్యాలీ ఏర్పాటు చేశారు. విద్యార్థులతో చౌరస్తాలో ప్రదర్శన నిర్వహించి రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన ప్లకార్డులను ప్రదర్శించారు. కమిషనర్ బాలాజీ, ఎంఈవో అంగుర్‌నాయక్, కౌన్సిలర్ మాధవిగోపాల్‌గౌడ్, బ్యాగరి ప్రసన్నలతయాదయ్య, విద్యార్థులు, అధికారులు ఉన్నారు.

పారదర్శకంగా పథకాలు అందిస్తాం: ప్రభుత్వ చీఫ్ విప్

మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్ విప

రోడ్డు భద్రతా నిబంధలపై విద్యార్థులకు అవగాహణ కల్పిస్తున్న ఇంచార్జి సిఐ మధు, తదితరులు

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

- ఇబ్రహీంపట్నం ఇంచార్జి సిఐ మధు

ఇబ్రహీంపట్నం, జనవరి 22, ప్రభాతవార్త : రోడ్డు భద్రల నిబంధనలు ప్రతిఒక్కరు పాటించి ప్రమాదాలను నివారించాలని ఇబ్రహీంపట్నం ఇంచార్జి సిఐ మధు అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రత నియమాలు, ప్రమాదాల నివారణపై బుదవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలో విద్యాశాల అధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మధు మాట్లాడుతూ..ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం, ప్రమాదాలను నివారించి ప్రాణాలను కాపాడడం కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రతీ ఓక్కరు హెల్మేట్ ధరించి ట్రాఫిక్ నిబంధనల మేరకు వాహనాలు నడపాలని సూచించారు. రాంగ్ రూట్,సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడిపినా, మైనర్లకు వాహనాలు ఇస్తే వాహనాలు సిజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇబ్రహీంపట్నం ఎంఈఓ హీర్యా నాయక్, ఎస్ఐ రామకృష్ణ, ట్రాఫిక్ ఎస్ఐ వెంకటయ్య, ప్రభుత్వ పాఠశాల ప్రదానోపాధ్యాయులు యం. వెంకట్‌రెడ్డి, లావణ్య, పిడిలు సుశీల, రాజు నాయక్, విజయ, బాస్కర్,రాములు, ఎంఆర్సి సిబ్బంది, విద్యార్థులు తదితరులున్నారు.

విద్యార్థులు బాగా చదివి ఉన్నతంగా ఎదగాలి

- ఆదిభట్ల సిఐ రాఘవేందర్ రెడ్డి

పదవ తరగతి విద్యార్థులకు స్టడీమెటేరియల్ అందజేస్తున్న ఆదిభట్ల సిఐ రఘవేందర్

ఇబ్రహీంపట్నం, జనవరి 22, ప్రభాతవార్త : విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని..బాగా చదివి ఉన్నతంగా ఎదగాలని ఆదిభట్ల సిఐ రాఘవేందర్ రెడ్డి అన్నారు. శిగ భరత్వాజ్ పుట్టినరోజు సందర్భంగా మండల పరిధిలోని కొంగరకలాన్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీమెటేరియల్‌ను శిగ విజయలక్ష్మి వీరస్వామిగౌడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదిభట్ల సిఐ రాఘవేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదివి ఉన్నతశిఖరాలు అధిరోహించి తల్లిదడ్రులకు, ఉపాధ్యా యులకు, గ్రామానికి మంచి పేరు తీసుకరావాలన్నారు.పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి గొప్ప కార్యక్రమం చేపట్టిన శిగ భరత్వాజ్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపాలిటీ కౌన్సిలర్లు వనం శ్రీనివాస్, ప్రభుత్వ పాఠశాల చైర్పర్సెన్ సునితా రెడ్డి, కాకి రవీందర్ ముదిరాజ్, ఊడుగుల మనోహర్ గౌడ్, కొంగరకలాన్ గౌడ సంఘం అధ్యక్షులు చింతాకుల యాదయ్య గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

వేగం కన్నా.. ప్రాణం మిన్న..

కేశంపేట జనవరి 22 ప్రభాతవార్త జాతీయ రహదారి భద్రత వారోత్సవాలలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో విద్యార్థులు భారీగా ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు ప్లే కార్డులు ప్రదర్శిస్తూ ప్రతి ఒక్కరు ద్విచక్ర వాహనదారులు తమ వాహనాలను నడిపేటప్పుడు సురక్షితంగా గమ్యం చేరాలంటే హెల్మెట్ తప్పనిసగా ధరించాలని, ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వేగం వద్దు ప్రాణం ముద్దు అంటూ నినాదాలు చేశారు. సెల్ ఫోన్లలో మాట్లాడుతూ వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని ప్రమాదాలు జరగడం వల్ల తమ కుటుంబం కుటుంబ సభ్యులను కోల్పోయి ఎంతగానో నష్టపోతుందని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ తమ యొక్క గమ్య స్థలాలను చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి, వీరారెడ్డి, గోవర్ధన్, శంకర్, రామకృష్ణ, పోలీస్ కానిస్టేబుల్ అశోక్ రెడ్డి విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

నందిగామలో ఎక్స్రెస్ బస్సు ఆగింది

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

నందిగామ జనవరి 22 ప్రభాతవార్త నందిగామ మండల కేంద్రంలో బుధవారం ఆర్టీసీ ఎక్రెస్ బస్సు ఆగడంతో గ్రామస్తులు చుట్టూరా ఉన్న ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా నందిగామలో. ఎక్రెస్ బస్సులు నిలపక పోవడంతో ప్రజలు చాలా అవస్థలు పడ్డారు. షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరిక మేరకు జిల్లా ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఉత్తర్వులు జారీ చేయడంతో నందిగామలో ఎక్రెస్ బస్సులు నిలిపారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఎక్రెస్ బస్సు నిలపడంతో షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వర్షం వ్యక్తం చేసిన వారిలో మాజీ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, దేపల్లె కుమారస్వామి గౌడ్, ఏఎంసి డైరెక్టర్ నర్సింలు, నాయకులు లంకాల చందర్ రెడ్డి, చించేటి కృష్ణ గౌడ్, ఎర్రగారి రమేష్, టైలర్ కృష్ణ ,నప్పిడి మహేష్, తదితరులు ఉన్నారు.

నేడు చేగూరుకు ఉన్నతాధికారుల రాక

నందిగామ జనవరి 22 ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్రామసభలకు గురువారం ఉదయం 10 గంటలకు నందిగామ మండలలోని చేగూర్ గ్రామానికి తెలంగాణ చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మరియు జిల్లా ఉన్నత అధికారులు హాజరవుతున్నట్లు మాజీ ఎంపీపీ ఏం శివశంకర్ గౌడ్ తెలిపారు. ప్రముఖుల రాక సందర్భంగా తహసీల్దార్ రాజేశ్వర్, ఎంపీడీఓ సుమతితో కలిసి ఆయన సభా ప్రాంగ్నణ స్థలం పరిశీలించారు.

ప్రతి రోజూ బాదం తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు

ప్రతి రోజూ బాదం తినడంవల్ల కలిగే 8 ఆరోగ్య ప్రయోజనాలు

ఏటా జనవరి 23న జాతీయ బాదం దినోత్సవంగా జరుపుకుం టారు. మన దైనందిన జీవితంలో చేర్చుకోవడం యొ క్క ప్రాముఖ్యతను ఇది వెల్లడిస్తుంది. బాల్యంనుంచి మన అమ్మలు మరియు అమ్మమ్మలు మన ఉదయం దినచర్యలో లేదా కనీసం రోజుకు ఒకసారైనా బాదంను మన ఆహారంతో పాటుగా తీసకోమని ప్రోత్సహించారు. ఇప్పుడు 200 కంటే ఎక్కువ ప్రచురించబడిన శాస్త్రీయ అధ్యయనాలు ఈ పురాతన జ్ఞానాన్ని మరింతగా పునరుద్ఘాటిస్తున్నాయి. ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉన్న కాలిఫోర్నియా బాదం అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని మరియు మొత్తం శ్రేయస్సుకు దోహదం చేస్తుందని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి.

ఎల్లంపల్లి గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

సంక్షేమ పథకాల పట్ల ప్రజలు అపోహలు వద్దు

సంక్షేమం నిరంతర ప్రక్రియ : షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 22) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలను అందించి.. అర్హులను గుర్తించేందుకు వార్డు సభలు, గ్రామ సభలను నిర్వహిస్తోందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో ముదిరాజ్ సంఘం భవనం వద్ద నిర్వహించిన వార్డు సభకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక మున్సిపల్ చైర్మన్ నరేందర్, మున్సిపల్ కమిషనర్ వెంకన్న, స్థానిక కౌన్సిలర్ కానుగు అనంతయ్య, తదితరులు హాజరయ్యారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్దిదారులను గుర్తించేందుకు ఈ సభలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తులు, మీ సేవ కేంద్రాల్లో వచ్చిన దరఖాస్తులు, కుల గణన ద్వారా ప్రభుత్వం వద్ద ఉన్న పేద కుటుంబాల సమాచారం ఆధారంగా లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని వివరించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీఖానన, బచ్చలి నర్సింహ్మ, సర్వర్‌పాష, నేతలు చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూరు బస్వం, అందె మోహన్, జమ్మద్‌ఖాన్, ముబారక్ అలీ, యాదయ్య, సాయి వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లంపల్లి గ్రామంలో..

ఫరూఖ్‌నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామంలో నిర్వహించి గ్రామ సభ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్దిదారుడికి అందజేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉందన్నారు. గ్రామ సభ అనంతరం గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్, తహసీల్దార్ పార్థసారధి, ఎంపీడీవో, గ్రామస్థులు పాల్గొన్నారు.

పోలీసుల జట్టుపై న్యాయవాదుల జట్టు విజయం

పోలీసు జట్టుపై విజయం సాధించిన న్యాయవాదుల జట్టు

షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 22) : షాద్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ మ్యాచ్‌లో పోలీసు జట్టుపై న్యాయవాదుల జట్టు ఘన విజయం సాధించింది. 12 ఓవర్లకు సంబంధించి జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి న్యాయవాదుల జట్టు ఫీల్డింగ్ ఎంచుకోగా పోలీసు జట్టు మొదట బ్యాటింగ్ చేసి నిర్ణీత ఓవర్లలో 75 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన న్యాయవాదుల జట్టు 11 ఓవర్లలో 77 పరులుగు చేసి జట్టుకు ఘన విజయాన్ని అందించారు. న్యాయవాదుల జట్టులో న్యాయవాది కందూరి మనోహర్ రెడ్డి బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా 40 పరుగులు అందించి నాటౌట్‌గా నిలిచారు. అదేవిధంగా న్యాయవాది దొడ్డి శ్రీనివాస్ 18 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు. న్యాయవాది గొల్ల అంజయ్య 12 పరుగులు చేసి ఔట్ కాగా, న్యాయవాది, బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ రాజశేఖర్ రాజు జట్టుకు 6 పరుగులు అందించి జట్టు విజయానికి కృషి చేశారు. న్యాయవాది దొడ్డి శ్రీనివాస్ పోలీసు జట్టుపై మూడు వికెట్లు తీసి పరుగులను కట్టడి చేసి, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచారు. న్యాయవాదులు మాధవరెడ్డి, వహీద్ గోరీలు బెస్ట్ బౌలింగ్ ప్రదర్శనతో న్యాయవాదుల జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. న్యాయవాది గుండుబాయి శ్రీనివాస్ రెడ్డి బెస్ట్ క్యాచ్ పట్టి జట్టులో ఆకర్షణగా నిలిచారు. న్యాయవాదుల జట్టు కెప్టెన్ గుండుబాయి శ్రీనివాస్ రెడ్డి, వైస్ కెప్టెన్ ఎం.శ్రీధర్ గౌడ్, బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ సెక్రెటరీ ఆంజనేయులు గౌడ్ మ్యాచ్ ఏర్పాటు చేసి ఇరుజట్ల సభ్యులను సమన్వయపరిచారు. అంపైర్లుగా ఎం.డి.ఖలీల్, థర్డ్ ఎంపైర్‌గా న్యాయవాది విజయ్ కుమార్ గౌడ్‌లు వ్యవహరించారు. పోలీసు క్రికెట్ జట్టులో చౌదరిగూడ పోలీస్‌స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ బౌలింగ్‌లో ఉత్తమ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. సభ్యులుగా న్యాయవాదులు ప్రశాంత్, పి.సంతోష్ నాయక్, రహమత్ ఆకట్టుకున్నారు. సీనియర్ న్యాయవాదులు అంజయ్య, దానక్క సంగమేశ్వర్, రామస్వామి క్రికెట్ జట్టును ప్రోత్సహిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

సురక్షిత ప్రయాణం ముఖ్యం : ఎమ్మెల్యే

షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 22) : రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. విద్యాశాఖ, పోలీసు, ట్రాఫిక్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా బుధవారం విద్యార్థులతో భారీ ర్యాలీ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పట్టణ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, సీఐ విజయ్ కుమార్, ఎంవీఐ వాసు, ఎంఈవో మనోహర్ తదితరుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, మాజీ మున్సిపల్ చౌర్మన్ అగ్గనూరు విశ్వం, యువసత్తా యూత్ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు చెన్నయ్య, బాల్‌రాజ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, అగ్గనూరు బస్వం, రఘు నాయక్, మాజీ ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి, మైనార్టీ నేత జమ్మద్ ఖాన్, ఆశన్న గౌడ్, లింగారెడ్డిగూడెం అశోక్, అన్వర్, పుల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందిస్తాం : ఎమ్మెల్యే టిఆర్ఆర్

చౌడాపూర్ జనవరి 22 ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రంలో బుధవారం పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.. అనంతరం మండల తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ఎమ్మెల్యే పాల్గొని, ఆయన మాట్లాడుతూ..... ఎన్నికల్లో ఇచ్చిన 6 హామీల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సకాలంలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా అందిస్తామని, పథకాలకు అర్హత ఉన్న లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత ఉండాలని అధికారులను, నాయకులను ఆదేశించారు. అనంతరం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. మండల కేంద్రంలో అంగన్వాడి భవన నిర్మాణానికి, పలు కాలనీల సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రబులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ ఉపేందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు భీమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, పిఎసిఎస్ డైరెక్టర్ కనకం మొగులయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, మండల ఏవో పరిమళ, డా" ప్రశాంతి, పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి, దామోదర రెడ్డి, సలీం, శివశంకర్, రాము, అధికారులు, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక

చౌడపూర్ జనవరి 22 ప్రభాతవార్త : చౌడపూర్ మండల కేంద్రంలో బుధవారం నూతనంగా ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా మొగులపల్లి మొగులయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులు చెన్నయ్య, ఉపాధ్యక్షులు బాలరాజు, మాసయ్య తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి, సంయుక్త కార్యదర్శులుగా లింగం,యాదయ్య, కార్యదర్శులుగా ఆంజనేయులు తదితర సభ్యులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మందిపాల్ వెంకట్ తెలంగాణ పంచాయతీ రాజ్ కార్యదర్శి, మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పరిగి అశోక్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు,యువకులు పాల్గొన్నారు.

అధికారులు నిస్పక్షపాతంగా వ్యవహరించాలి

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 22) : రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.40 కోట్లు త్వరలోనే ప్రభుత్వం నుంచి మంజూరు కానున్నాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. బుధవారం ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయం వద్ద మున్సిపల్ కమిషనర్ వెంకన్న కలిశారు. పట్టణంలో గ్రామసభ సందర్భంగా ఎమ్మెల్యే ఆసక్తికర విషయాలు ప్రస్తావించారు. మున్సిపాలిటీకి రూ.40 కోట్లు త్వరలోనే మంజూరు కానున్నాయని, అధికారులు నిధుల విషయంలో నిస్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. తాను ప్రతిపక్ష నేతగా పనిచేశానని, ప్రస్తుతం ఎమ్మెల్యేగా కూడా ఉన్నానన, ఇక్కడ జరుగుతున్న కథలు అన్నీ తనకు తెలుసని, అధికారులు ఎవరిని ఎలా చూస్తారో తనకు బాగా అనుభవం ఉందని ఎమ్మెల్యే శంకర్ మున్సిపల్ కమిషనర్ వెంకన్నకు సుతిమెత్తగా చురకలు అంటించారు. అభివృద్ధి గురించి తాము అడిగితే నిధులు లేవు అంటున్నారని, అదే ప్రతిపక్ష పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులకు నిధులు ఎక్కడి నుండి తెచ్చిపెడుతున్నారని ఎమ్మెల్యే అంతర్గతంగా అధికారిని ప్రశ్నించారు. ఒకరిని ఒకలా మరొకరిని మరోలా చూడడం అధికారులకు తగదని, అభివృద్ధిపై ఎవరు పనిచేసినా వారికి వెసులుబాటు కల్పించేలా అధికారులు ఉండాలని కమిషనర్ వెంకన్నకు హితబోధ చేశారు.

ఆరెకటికల అభివృద్ధికి కృషి చేస్తా

షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 22) : షాద్‌నగర్ ఆరెకటిక సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే క్యాంపు క్యాంపు కార్యాలయంలో బుధవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ఆరెకటికల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని అన్నారు. అనాదిగా ఆరెకటికలు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఉన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వై.యాదయ్య యాదవ్, అగ్గనూరు బస్వం, ఆరెకటిక సంఘం అధ్యక్షుడు మేందికర్ శంకర్, జె.చందులాల్, ఎం.ప్రకాష్, బి.బాలాజీ, డైరెక్టర్ బి.శివ, కాంగ్రెస్ నాయకులు దిలీప్ కుమార్, చెన్నాజీ, శివ, దుర్గేష్, మణి, బి.మహేష్, శ్రీను, మహేష్, నవీన్ కుమార్, జగన్, యాదిలాల్, సాయి, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యానికే పెద్దపీట

షాద్‌నగర్, ప్రభాతవార్త, (జనవరి 22) : షాద్‌నగర్ నియోజకవర్గంలోని ప్రజలు అనారోగ్యాల బారినపడి, బాధపడుతూ మెరుగైన చికిత్స కోసం ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు చేయూతనిస్తూ ప్రజా ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన 61 మంది లబ్దిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన దాదాపు రూ.22 లక్షల విలువైన చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. అన్ని మండలాల మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ మంజూరు చేయించిన ఎమ్మెల్యే

కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన కె.అనిత సహాయంగా లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌వోసీ) ద్వారా రూ.2 లక్షలు మంజూరు చేయించారు. తీవ్ర ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు అనారోగ్యంతో చికిత్స కోసం ఆర్థిక సాయం అవసరమైన వారికి, విద్య అవసరాలు, ఇతర అత్యవసర సమస్యలకు సంబంధించిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన ఆర్థిక సాయాన్ని ప్రజలు పునరావాసం, వైద్యం, అవసరాలకు ఉపయోగించుకునేందుకు ఇది చెల్లుతుందని, ప్రజల సమస్యలను గుర్తించి, ముఖ్యమంత్రి కార్యాలయంలో సమన్వయం చేసి అవసరమైన సాయం అందించడంలో చొరవ తీసుకొని పేద ప్రజలకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, దయానంద్ గుప్తా, రాందాస్ నాయక్, దర్శన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన సింగర్ వీణ

మేడ్చల్, జనవరి 22, ప్రభాతవార్త : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మేడ్చల్‌కు చెందిన తెలంగాణ జానపద గాయని వీణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఫిబ్రవరి 2వ తేదీన జరుగనున్న తన వివాహానికి హాజరుకా వాలని కోరుతూ వివాహ పత్రికను ఎమ్మెల్సీకి అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యమ సమయంలో జానపద కళాకారులతో ఉన్న జ్ఞాపకాలను ఎమ్మెల్సీ కవిత గాయని వీణతో పంచుకున్నారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన గాయని వీణ

జిల్లాలో సదరం క్యాంపులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 22, ప్రభాతవార్త: జిల్లాలో సదరం క్యాంపులు జనవరి మాసముకు సంబంధించిన షెడ్యూల్ విడుదల చేశారు. ప్రభుత్వ జనరల్ హస్పిటల్ వికారాబాద్ నందు ఈ నెల 28న అంధులకు, 30న అంగ వైకల్యము గల వారికి సదరం క్యాంపు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు. ప్రభుత్వ హస్పిటల్ తాండూరు నందు ఈ నెల 24న అంగ వైకల్యం,29న చెవుడు, మూగ, ఈ నెల 30న బుద్ధి మాంద్యం గల సభ్యులకు సదరం క్యాంపులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. గురువారం నుండి రెన్యూవల్ కావలసిన వారు మీసేవాలో స్లాట్ బుక్ చేసుకోవాలని, ప్రస్తుతం స్లాట్ బుక్ చేసుకున్న వారు మెసేజ్ ప్రకారం పైన తెలిపిన తేదీలలో క్యాంపులకు సకాలంలో హాజరు కలెక్టర్ సూచించారు.

సిఎం సహాయనిధి చెక్కు అందజేత

బొంరాస్‌పేట్,జనవరి22,ప్రభాతవార్త : సిఎం సహాయనిధి కింద మంజూరైన చెక్కును లబ్ధిదారులకు అందించారు.మండల పరిధిలోని మేడి చేట్టుతాండ గ్రామపంచాయతీ బోరబండతాండకు చెందిన మోతీబాయికి ఆనారోగ్యం కారణంగా వారి కుటుంబసభ్యులకు సిఎం సహాయనిధి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబానికి కాంగ్రేస్‌పార్టీ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి రవినాయక్,రాజు,వినోద్,దీప్లా,సక్రియా,హన్మ్యనాయక్ తదితరులు పాల్గోన్నారు.

గ్రామ సభలో గందరగోళం

మొయినాబాద్ జనవరి 22, ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన గ్రామ సభల్లో గంధరగొళం ఎక్కడ చూసినా గ్రామ ప్రజలు నా పేరు రాలేదంటు, ఆయన పేరు ఎలా వచ్చింది, నాకు ఏమీ లేదు, అయనకు అన్ని ఉన్నాయి అయినా వారి పథకాల కోసం వారి పేర్లు ఎలా వచ్చాయంటు గ్రామ సభల్లో గందరగోళం చేస్తున్నారు, బుదవారం మండలంలోని సురంగల్ గ్రామంలో మండల ఎంపీవో సురంగల్ గ్రామ ప్రత్యేక అధికారి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు, ఈ కార్యామ్రానికి వ్యవసాయ అధికారులు హజరయ్యారు, ఆఫీసర్లు మాట్లాడుతుండగా గ్రామంలో పలాని వ్యక్తికి ఏమి తక్కువుందని ఆయనకు పథకాలకు అర్హుడని ఏ ప్రతి పాధికన వారిని పథకాల జాబితాలో చేర్చారని ప్రశ్నించారు, మాకు ఏమీలేదని, కనీసం గూడులేని మా పేర్లు రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇండ్ల జాబితాల్లో అర్హుల పేర్లు లేవంటు గందరగోళంగా ఆఫీవర్లలను ప్రశ్నించారు, గ్రామాల్లో అర్హులైన మాకు పథకాలు అందుతాయో లేవో అంటు దిగులు చెందుతున్నారు, వెంటనే మొయినాబాద్ ఎంపీవో వెంకటేశ్వర్ రెడ్డి గ్రామస్తులతో మాట్లాడి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరు ఎలాంటి తారతమ్యాలు చూపరని, కేవలం ప్రజలు వ్యతిరేకించిన వ్యక్తులకు వారి గ్రామస్తులు కాని వ్యక్తులకు పథకాలు అందవని, కేవలం గ్రామ సభల్లో గ్రామస్తులు అంతా కలిసి చెప్పిన వారి పేర్లను ప్రత్యేకంగా తీసుకోబడుతుందని, నిజంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అభ్ధిచేకురుతుందన్నారు, రేషన్ కార్డులు ఉండి వారి పిల్లల పేర్లు నమోదు చేయాలంటు, గ్రామస్తులు కోరగా వారి నుండి ధరఖాస్తులు తేసుకున్నారు, నూతనంగా రేషన్‌కార్డులకు ప్రజా పాలనతో ధరఖాస్తుచేసుకున్న పేర్లు రాని వారి నుండి ధరఖాస్తులను తీసుకున్నారు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ధరఖాస్తు చేసుకోన్న ప్రతి ఒక్కరి నుండి ధరఖాస్తు స్వీకరించారు ఈ కార్యాక్రమంలో ఎంపీవో వెంకటేశ్వర్ రెడ్డి తో పాటు, ఆర్ఐలు, గ్రామ కార్యాదర్శి రామక్రిష్ణరెడ